# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 180 | వరంగల్ | ఆదివారం, 05 ఏప్రిల్ 2026 | పేజీలు : 02







# విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి

## విద్యార్థులకు కలెక్టర్ విద్యా బోధన

**జనగామ, పాలకుర్తి వాణి :** పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలం బండ్లగూడెం పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో అందిస్తోన్న మౌలిక వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు అవుతుందో.. లేదో.. పర్యవేక్షించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. భోజన శాలను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగా గుడ్ల నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు. పరిశీలనలో ఎస్ఓ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100, ఎస్.బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.



## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం..

**జనగామ, పాలకుర్తి వాణి:** బాణాపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి మర్రి కుక్కల కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాలనీకి చెందిన పెద్దలు, యువకులు సోషల్ మీడియాలో విస్తృతంగా ఈ అంశాన్ని ప్రచారం చేశారు. దాతలతో పాటు వార్డు కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ ముందుకొచ్చి మానవతా దృక్పథంతో సహాయం అందించారు. శనివారం కుటుంబానికి 40000 ఆర్థిక సహాయం అందజేశారు. వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోరంతల సురేష్, యూత్ అధ్యక్షులు దూసరి సంపత్, గజవెల్లి ప్రతాప్, జీవిలికపల్లి కార్తీక్, ధరావత్ మహేందర్, కాసుల రాజు, దేవునూరి మహేష్, దిగోజు రాజు, స్వర్గం సాయి, పంచగిరి రాజు, పాముకుంట్ల సందీప్ శేఖర్, రాజు కొమరయ్య పాల్గొన్నారు. ఇస్లావత్ నవీన్ యాక్సిడెంట్ లో చనిపోగా.. ఆ కుటుంబానికి కాలనీవాసులు చేయూతనందించారు. 16150 జమ చేసి కూతురి పేరు మీద జనగామ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు.

## బాలికను మోసం చేసిన యువకుడిపై కేసు

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్ :** ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి మైనర్ బాలికను లోబరుచుకుని, అత్యాచారం చేసిన నిందితుణ్ణి మహబూబాబాద్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. టౌన్ పోలీసుల కథనం ప్రకారం నర్సింహుల పేటకు చెందిన నిందితుడు చిలుకబత్తిని రంజిత్ బాలికను మాయమాటలు చెప్పి శారీరకంగా లోబరుచుకున్నాడు. గత సోమవారం మహబూబాబాద్ కు వచ్చిన బాలికను తన బైక్ పై ఎక్కించుకుని వెళ్ళిపోయినాడు. ఈ విషయమై బాలిక తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని, అతనిపై కిడ్నాప్ మరియు పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినామని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.



## ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని సందడి

**మన చౌరాస్తా, హనుమకొండ :** నయీమ్ నగర్ లెన్స్ కేర్ ఆప్టికల్స్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందడి చేశారు. ప్రజల కంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతాలకు 10 సంవత్సరాల అనుభవం గల ఆప్తమాలజిస్టులు, ఆప్టికల్ కేర్ నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. బోడ రాజు నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్ లాల్ ఇతర వక్తలు మాట్లాడారు. 52వ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి అశ్విన్ రాథోడ్, నాయక్ కార్ వాష్ యజమాని నరసింహ నాయక్, కార్పొరేటర్ రవి నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజునాయక్, ఇనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ గానిపాక విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ భూమిలో అక్రమ నిర్మాణాలపై దేవాదాయ శాఖ చర్యలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయం గుట్ట సర్వే నెంబర్ 542, 543లో భూమిలో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఆయా నిర్మాణాలను దేవదాయ శాఖ అధికారులు అడ్డుకున్నారు. అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం మండలం కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమిలో అక్రమ ఇంటి నిర్మాణాలను దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. దేవదాయ చట్టం 30/1987 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆలయ భూముల అక్రమంగా నిర్మించుకున్న ఇంటి నిర్మాణాలను ఆలయ సిబ్బంది కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది ముంజ రాములు, రమేష్, ఓం ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు

## నేడు పాలకుర్తిలో హిందూ సమ్మేళనం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నేడు హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ పూజ్య బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ, శ్రీ శ్రీ యోగేష్ ప్రభూజీతో పాటు వందేమాతరం వ్యవస్థాపక అధ్యక్షుడు తక్కెళ్ళపల్లి రవీంద్ర హాజరుకానున్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హిందువుల జీవన విధానంతో పాటు భగవద్గీత, ఇతిహాసాలు వంటి ఇతర అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారు.



## గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న వారిపై కేసు నమోదు

**కొడకండ్ల, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా కొడకండ్ల మండలంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్నాయని, రీఫిల్లింగ్ చేస్తున్నారని సమాచారం మేరకు జనగామ అధికారులు దాడులు నిర్వహించారు. డిటిసిఎస్ లచ్చు నాయక్, ఏఆర్ఐ అశోక్, కొడకండ్ల ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీ చేసి 20 సిలిండర్లు స్వాధీనం చేసుకొన్నారు. 15 మంది పై 6ఏ కేసు నమోదు చేసినట్లు చేసినట్లు కొడకండ్ల డిటిసిఎస్ లచ్చు నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా సిలిండర్లు నిల్వ చేయడం చట్టరీత్యా నేరమన్నారు.

## ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించాలి

**జనగామ, పాలకుర్తి వాణి:** తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై రాష్ట్ర ఎలక్టోరల్ అధికారి సీ. సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో దృశ్య మాధ్యమ సమావేశంలో సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ఝా ఈ దృశ్య మాధ్యమ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ద్వారా పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను ఖచ్చితంగా నియమించుకోవాలని అదేశించారు. బీఎల్ఏలకు కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. అలాగే సూపర్వైజర్ లకు కూడా వారి పరిధిలో స్థానికంగా తెలిసి ఉండాలని, ఈ ఎస్ఐఆర్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో ఘనపూర్ ఆర్డీఓ వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341